తెలంగాణ రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాల అమలు

మున్సిపల్ అధికారులు మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది శిక్షణ కరదీపిక

KNOWLEDGE PARTNER

Cover Page Image Source: https://waste4change.com/blog/home-composting-you-organic-waste-management-solution/

గమనిక:

ఈ శిక్షణ కరదీపిక, తెలంగాణ రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలను రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థలలో అమలు పరచడానికి, వాటి స్వయం సహాయక బృందాలు / మురికివాడల సమాఖ్యలు / పట్టణ స్థాయి సమాఖ్యలు మరియు మున్సిపల్ అధికారులకు శిక్షణ ఇవ్వడానికి తయారు చేయబడినది. CDMA, MEPMA మరియు UMC వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కరదీపికని తయారు చేయడం జరిగినది. ఈ శిక్షణా కరదీపిక కేవలం, స్వయం సహాయక సంఘాలు మరియు DAY-NULM సిబ్బంది ప్రత్యేక ఉపయోగం మరియు ప్రయోజనం కోసం తయారు చేయబడింది. ఈ శిక్షణా కరదీపికలోని ఏదైనా ఒక భాగం తిరిగి తయారు చేయడం మరియు ప్రతిరూపం చేయడానికి, CDMA, MEPMA, తెలంగాణ మరియు UMC వారి అంగీకారం తప్పనిసరి.

శిక్షణ కరదీపిక గురించి

ఈ శిక్షణ కరదీపిక క్రింది వారి కోసం సిద్ధం చేయబడింది....

- ప్రాథమిక ప్రేక్షకులు : కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ , స్వయం సహాయక బృందాల, మురికివాడల సమాఖ్యల, పట్టణ స్థాయి సమాఖ్యల సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు
- ద్వితీయ ప్రేక్షకులు: కుటుంబాలు , నివాస సంక్షేమ సంఘాలు, సంస్థలు మరియు వాణిజ్య సంస్థలు మొదలైనవి.

కాల వ్యవధి

02:30 గంటలు

శిక్షణ కరదీపిక ఉద్దేశాలు

- హోమ్ కంపోస్టింగ్ ప్రాముఖ్యత
- హోమ్ కంపోస్టింగ్ ప్రక్రియ
- హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు
- రాష్ట్ర స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ అమలు చేయు విధానం
- వివిధ వాటాదారుల విధి - విధానాలు

విషయసూచిక

- వ్యర్థం అంటే ఏమిటి?
- ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ క్రమము
- ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ యొక్క ప్రస్తుత స్థితి - తెలంగాణ
- ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణను మరింత స్థిరంగా మార్చడం ఎలా?
- వ్యర్థాలను, వాటి మూలం వద్ద వేరు చేయడం అంటే ఏమిటి?
- హోమ్ కంపోస్టింగ్ వలన ప్రయోజనాలు
- హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు
- కంపోస్టింగ్ ప్రక్రియలో ఏ పదార్థాలను కంపోస్ట్ చేయవచ్చు
- తరచుగా ఉత్పన్నమయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కారాలు
- రాష్ట్ర స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ అమలు చేయు విధానం
- హోమ్ కంపోస్టింగ్ అమలులో స్వయం సహాయక బృందాలు భాగమయ్యే వివిధ మార్గాలు
- వివిధ వాటాదారుల విధి - విధానాలు
- పర్యవేక్షణ మరియు నివేదిక

ఇప్పుడు, ఘన వ్యర్థాలు అంటే ఏంటో చూద్దాం...

వ్యర్థం అంటే ఏమిటి?

- ఏదైనా ఒక పదార్థం దాని ప్రయోజనాన్ని అందించిన తర్వాత పారవేయబడుతుందో, అప్పుడు దానిని వ్యర్థము అని అంటారు
- “వ్యర్థానికి పనికి రానిది” లేదా “ఉపయోగం లేనిది” అని అర్థం

వ్యర్థాలు ఎక్కడ నుండి వస్తాయి?

వ్యర్థాలు ఎక్కడ నుండి వస్తాయి?

అవును... అందరూ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తారు !!

ఉపయోగించిన టూత్‌పేస్ట్

పండ్లు మరియు కూరగాయల తొక్కలు

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు

వాడిన పేపర్

పాల ప్యాకెట్లు

వార్తాపత్రికలు

మనం ఎంత వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నాము

- సగటున **ఒక వ్యక్తి ప్రతి రోజు అరకిలో వ్యర్థాలను** ఉత్పత్తి చేస్తాడు ..
- **నలుగురు గల ఒక కుటుంబం, ప్రతి రోజు రెండు కిలోల** వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది లేదా సంవత్సరానికి ఒక ట్రాలీ మొత్తం నిండే వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది (**దాదాపుగా ఒక టన్ను**)

జనాభా పెరుగుతోంది, నగర ప్రాంతాలు
విస్తరిస్తున్నాయి మరియు పెరుగుతున్న
వినియోగదారులతో మనము చాలా
ఎక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నాము

మన నగరాల్లో వ్యర్థాలు ఎలా నిర్వహించబడుతున్నాయి?

వ్యర్థాల ఉత్పత్తి

వ్యర్థాలను, వాటి మూలం వద్ద వేరు చేయడం

వేరు చేయబడిన వ్యర్థాల సేకరించడం

ప్రాసెసింగ్ సదుపాయాలకు వ్యర్థాలను రవాణా చేయడం

డంప్‌సైట్ వద్ద జడ వ్యర్థాలను పారవేయడం

తెలంగాణ – ప్రస్తుత పరిస్థితి

ఒక రోజులో ఉత్పత్తి అయ్యే మొత్తం వ్యర్థాలు

4300 టన్నులు =1720 వ్యర్థాల సేకరణ వాహనాలు (సుమారుగా)

డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా సేకరించిన వ్యర్థాల శాతం

92%

వేరు చేసిన వ్యర్థాల శాతం

39%

రాష్ట్రంలో మొత్తం **141** నగరాలు ఉన్నాయి → **52** నగరాలు మొదటి దశలో లక్ష్యంగా ఉన్నాయి

4300 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అయినప్పుడు!!!

అదంతాఎక్కడికి వెళుతుంది అని మీరు అనుకుంటున్నారు ?

నగరం నుండి దూరంగా పారవేయబడిన చెత్త

ఇప్పుడు...

మన వ్యర్థాల కుప్పల్లో ఏం ఏం ఉన్నాయోచూద్దాం?

వ్యర్థాలు - రకాలు

వ్యర్థాలు - రకాలు

- బయోడీగ్రేడబుల్ (తడి చెత్త)
- నాన్- బయోడీగ్రేడబుల్ (పొడి చెత్త)

తడి చెత్త?

సాధారణంగా మొక్కలు లేదా జంతు నుండి ఉద్భవించి, ఇతర సూక్ష్మజీవులచే విచ్ఛిన్నం చెందే వ్యర్థాలు. ఆహారం మరియు వంటగది వ్యర్థాలు వంటివి ఉదాహరణలు

పొడి చెత్త?

- వ్యర్థం
  - బయోడీగ్రేడబుల్ (తడి చెత్త)
  - నాన్- బయోడీగ్రేడబుల్ (పొడి చెత్త)
    - తిరిగి ఉపయోగించదగినవి
    - తిరిగి ఉపయోగించలేనివి

తిరిగి ఉపయోగించదగిన (రీసైకిలబుల్) వ్యర్థాలు

రీసైక్లింగ్ చేయదగినవి అనగా, ఒక పదార్థం మొదట దాని ప్రయోజనాన్ని పూర్తిగా అందించిన తర్వాత , దాని నుండి మరొక కొత్త ఉత్పత్తులను తయారు చేయదగినవి ...

కాగితపు డబ్బాలు, లోహం, కొన్ని ప్లాస్టిక్ పదార్థాలు (40 మైక్రాన్ల కంటే ఎక్కువ) మొదలుగునవి

తిరిగి ఉపయోగించలేని (నాన్ రీసైకిలబుల్) వ్యర్థాలు

ఒకసారి పారేసిన తర్వాత చెత్తగా మాత్రమే పరిగణించబడే వ్యర్థాలు... కొన్ని ప్లాస్టిక్‌లు, థర్మోకోల్ కప్పులు, ప్లాస్టిక్ కప్పులు, సంచులు, డైపర్లు, శానిటరీ న్యాప్‌కిన్లు మొదలగునవి ఉదాహరణలు

అటువంటి వ్యర్థాలను శుద్ధి చేయడానికి ఏదైనా పరిష్కారం ఉన్నదా?

ఇప్పుడు,
తడి వ్యర్థాలను ఎలా శుద్ధి చేయాలో చూద్దాం...

తడి వ్యర్థాలను మూడు స్థాయిలలో శుద్ధి చేయవచ్చు

కుటుంబ స్థాయి

సామూహిక స్థాయి

నగర స్థాయి

CDMA, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

File No.CDMA-H2/ELPL/SWM/9/2018-H2 SEC-CDMA

GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

O/o. Commissioner and Director of
Municipal Administration,
Telangana, Hyderabad.

CIRCULAR

Roc.No. 28079/2020/H2. Dt. 03/02/2021

Sub: MA Department – Operational Guidelines for Home Composting – Certain instructions issued -Reg.
Ref: This office Cir.Roc.No. 28079/2020/H2, Dt: 14-08-2020 addressed to all the Municipal Commissioners.

*****

The attention of all the Municipal Commissioners is invited to the subject cited, wherein instructions were issued regarding the techniques on home composting and also the steps to be taken up for creating awareness among the public. It was also informed to involve the SHG women (Swachh Dhoot) through SLF/TLF for taking up home composting and that the trained SHGs shall be assigned atleast 500 households in their locality so that they can educate the households through simple home composting technics and ensure that home composting is done at household level. The SHG members can be paid at a rate as agreed per HH/ Bulky waste generator, after successfully continuing composting activity for a period of 3 months and shall be certified by the officer looking after sanitation in the Municipality.

2. In this connection, it is further informed that apart from composting at Household level, insitu composting has to be taken up at Apartments/Residential complexes and by Bulk waste Generators so that the pressure on dumpsite or processing plants is reduced.

3. In view of the above, it is decided to establish a home composting cell at ULB level involving the Town Mission Coordinator , Environmental Engineer, Sanitary Supervisor/ Sanitary Inspector, Community Organizer/ Community Resource Persons and RWAs for taking up the following activities.

1. All the Municipalities/Municipal Corporations are instructed to identify the Gated communities/Apartments and commercial establishment (Hotels/restaurants and etc) and any other Bulk Waste Generators (BWGs) where insitu composting can be taken up in the ULB.
2. In the first phase, a minimum of 10% of the total residential complexes/households and 50% of the BWGs of the Municipalities/Municipal Corporations shall be targeted for insitu composting.
3. The SMC, MEPMA shall conduct Training of Trainer (ToT) for CRPs and Municipalities/Municipal Corporation functionaries on insitu composting to create awareness among the citizens to practice home composting and monitor the home composting activities at the ground level.
4. The duty of the CRPs shall be to create awareness among the allotted residential complexes/households and BWGs and ensure that insitu composting is done by them and only dry waste is collected from the houses.
5. The nominated CRPs can be paid at a fixed rate of Rs.150/- per each dwelling unit/ flat (Gated communities/Apartments) and Rs.250/- per each commercial establishment (Hotels/restaurants and other BWGs etc) where insitu composting is being done. The record of evidence shall be



CDMA, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

File No.CDMA-H2/ELPL/SWM/9/2018-H2 SEC-CDMA

GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

O/o. Commissioner and Director of
Municipal Administration,
Telangana, Hyderabad.

CIRCULAR

Roc.No. 28079/2020/H2. Dt.18/03/2021

Sub: MA Department - Pattana Pragathi - Operational Guidelines for Home Composting in Telugu - Certain instructions issued -Reg.
Ref: 1. This office Cir.Roc.No. 28079/2020/H2, Dt: 14-08-2020.
2. This office Cir.Roc.No. 28079/2020/H2, Dt: 03-02-2021.

***

In continuation to this office circular vide reference 2nd cited, you are hereby informed that the Operational Guidelines for Home Composting in (English version) has already been communicated to all the Municipal Commissioners and were instructed to follow the guidelines scrupulously.

2. In continuation to the above, I hereby communicate the Operational Guidelines for Home Composting in Telugu version and all the Municipal Commissioners in the state are hereby instructed to take necessary action accordingly.

DR N SATYANARAYANA IAS
DIRECTOR OF MUNICIPAL
ADMINISTRATION

Encl: as above
To
All the Municipal Commissioners in the State.
Copy to the RDMA, Hyderabad and Warangal with a request to communicate the same to all the Municipal Commissioners.
Copy to all the Addl. Collectors LBs for information.
Copy to all the Collectors & District Magistrate in the State for information.
Copy submitted to the Principal Secretary to Government, Municipal Administration & Urban Development Department, Telangana, Hyderabad for information.

Signature valid
Digitally signed by Dr N
Satyanarayana IAS
Date: 2021.03.18 1?:29:17 IST
Reason: Approved

63

1014636/2021/H2 SEC-CDMA

హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

హోమ్ కంపోస్టింగ్ అంటే ఏంటి?

"హోమ్ కంపోస్టింగ్ అనగా గృహ లేదా సంస్థాగత స్థాయిలో, తడి వ్యర్థాలను సహజ ప్రక్రియల ద్వారా కుళ్ళబెట్టి చేసి ఎరువుగా ఉత్పత్తి చేసే ఒక సులువైన సాంకేతిక పద్ధతి"

హోమ్ కంపోస్టింగ్ తో ప్రయోజనాలు?

తడి వ్యర్థాలను వాటి మూలం వద్దనే శుద్ధి చేయడం ద్వారా డంపింగ్ యార్డుకు చేరకోకుండా నిరోధిస్తుంది

సేకరణ మరియు రవాణా ఖర్చులను తగ్గుతాయి

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు

డంపింగ్ యార్డుల్లో నియంత్రణలేకుండా ఉత్పన్నమయ్యే లీచేట్ తగ్గిస్తుంది.

వ్యర్థాల నుంచి వెలువడే గ్రీన్ హౌస్ వాయువులు వాతావరణంలో కలుషితం కాకుండా చేస్తుంది

చెత్త సేకరణ కేంద్రాలు, రోడ్లు/వీధుల్లో దుర్గంధాన్ని తగ్గిస్తుంది

కంపోస్ట్ ఎలా తయారు చేయాలి?

Image Source: https://swachhindia.ndtv.com/

కంపోస్ట్ కి కావాల్సిన తప్పనిసరి పదార్థాలు...

కంపోస్టింగ్ కోసం ఈ క్రింది **నాలుగు** ప్రాథమిక పదార్థాలు అవసరం:

- గోధుమ రంగు వ్యర్థాలు
- పచ్చని వ్యర్థాలు
- గాలి
- నీరు

Image Source: https://swachhindia.ndtv.com/

గోధుమ రంగు వ్యర్థాలు

గోధుమ రంగు వ్యర్థాలు	పచ్చని వ్యర్థాలు
• మొక్కజొన్న కాండాలు • వార్తాపత్రికలు (ముక్కలు చేసినవి) • ఎండిన ఆకులు • చెట్ల బెరడులు • గడ్డి • చెక్క ముక్కలు • సంవిధాన పరచని డబ్బాలు/ అట్టముక్కలు	• కూరగాయల తొక్కలు • కుళ్ళిన పండ్లు • వాడిన కాఫీ పొడి • టీ ఆకులు (తేయాకు) • శాకాహార పెంపుడు జంతువుల నుండి వచ్చే ఎరువు • గుడ్డు పెంకులు • టీ సంచులు, చాయ్ పత్తా • పేపర్ టిష్యులు మరియు న్యాప్కిన్లు • కత్తిరించిన గడ్డి

సరైన కార్బన్-నైట్రోజన్ నిష్పత్తి = **3 భాగాలు** (గోధుమ రంగు వ్యర్థాలు) : **1 భాగం** (ఆకుపచ్చ వ్యర్థాలు)

హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు

- కుటుంబస్థాయి కంపోస్టింగ్ పద్ధతులు
- సామూహిక స్థాయి కంపోస్టింగ్ పద్ధతులు

హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు

గుంత కంపోస్టింగ్
కుండ కంపోస్టింగ్
ఖంబా / మట్కా / మూడు కుండల కంపోస్టింగ్
వంటింటి బుట్ట కంపోస్టింగ్
మోస్ పిట్ కంపోస్టింగ్

గుంత కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- 5-6 సభ్యుల కుటుంబానికి,
- గుంత పరిమాణం: 100cm X 60 cm X 100 cm
  (3.5 ft X 2ft X 3.5ft)

అవసరమైన మౌలిక సామగ్రి

- పార
- టార్పాలిన్ / ప్లాస్టిక్ షీట్
- ఆవు పేడ / కుళ్ళిన వ్యర్థాలు మరియు మట్టి

120-180 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

గుంత కంపోస్టింగ్ ప్రక్రియ

మీ ప్లాట్‌లో నీరు నిల్వలేని ప్రదేశములో, రెండు గుంతలు తవ్వండి. ఈ గుంతలో నీరు చేరకుండా చూసేందుకు చుట్టు ఒక ఆనకట్టలాగా కట్టండి.

→ వర్షాకాలంలో, గుంతలను ప్లాస్టిక్ కవర్ తో కప్పండి

→ గుంత అడుగున, కుళ్ళిన వ్యర్థాలు లేదా ఆవు పేడ బురదను 6-అంగుళాల పొరగా విస్తరించండి



1. కుళ్ళిన వ్యర్థాలు లేదా ఆవు పేడ బురదను 6 అంగుళాల మందంతో జోడించండి.
2. ముక్కలుగా చేసిన వ్యర్థాలను జోడించండి. వ్యర్థాలు తేమగా ఉండాలి.
3. వ్యర్థాల యొక్క ప్రతి పొర తరువాత, మట్టి పొరను చల్లండి
4. గుంత పై భాగములో 15 సెంటీమీటర్ల ఖాళీ స్థలం ఉండే వరకు దీన్ని కొనసాగించండి

ఈ ఖాళీ స్థలాన్ని మట్టితో నింపండి. కనీసం 4 నెలల పాటు గుంతను వదిలివేయండి

→ మొదటి గుంత మూసివేయబడిన తర్వాత, రెండవ గుంతను ఇదే పద్ధతిలో ఉపయోగించండి

→ కంపోస్ట్ ఉపయోగించడానికి మూసివెయబడిన గుంతని తవ్వి, కంపోస్టుని వెలికి తీయండి. మట్టి సుసంపన్నం కోసం దీనిని నేరుగా ఉపయోగించవచ్చు

https://www.youtube.com/watch?v=ISHHGIQYdA0&feature=youtu.be&ab_channel=GrowVeg

Non-collapsing sides



గుంత కంపోస్టింగ్ ప్రక్రియ

నీరు నిల్వలేని ప్రదేశములో, రెండు గుంతలు తవ్వండి

ఈ గుంతలో నీరు చేరకుండా చూసేందుకు చుట్టు ఒక ఆనకట్టలాగా కట్టండి

ముక్కలుగా చేసిన వ్యర్థాలను జోడించండి. వ్యర్థాలు తేమగా ఉండాలి

వ్యర్థాల యొక్క ప్రతి పొర తరువాత, మట్టి పొరను చల్లండి

ఇదే తరహాలో రెండవ గుంతను ఇదే పద్ధతిలో ఉపయోగించండి

కంపోస్ట్ ఉపయోగించడానికి మూసివెయబడిన గుంతని తవ్వి, కంపోస్టుని వెలికి తీయండి

కుండ కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- రోజుకు 1 నుండి 2 కిలోల తడి వ్యర్థాలను ఉత్పత్తి చేసే యూనిట్ల కోసం పనిచేస్తుంది

అవసరమైన మౌలిక సామగ్రి

- రెండు మట్టి కుండలు (50 సెం.మీ ఎత్తు మరియు 35 సెం.మీ వ్యాసం కలిగి ఉండాలి) (1.14 అడుగుల వ్యాసంతో 1.64 అడుగుల ఎత్తు)
- కుండను ఉంచడానికి 50 సెం.మీ (1.64 అడుగులు) ఎత్తు గల స్టాండ్
- లీచేట్ సేకరించడానికి అర లీటర్ సామర్థ్యం గల ప్లాస్టిక్ పాత్ర
- ఒక చిన్న తాపీ
- ఒక పెయింటింగ్ బ్రష్
- 2 ముక్కలుగా చేసిన ఒక ఇటుక

60-75 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

కుండ కంపోస్టింగ్ ప్రక్రియ

కుండ దిగువన మధ్యలో ఒక రంధ్రం చేసి దాన్ని స్టాండ్‌పై సరిగ్గా ఉంచాలి. కుండలోంచి వచ్చే ద్రావణాన్ని సేకరించేందుకు దిగువన ఒక ప్లాస్టిక్ డబ్బాని ఉంచండి

→

తడి చెత్తను కుండలో నిండగానే కుండపై మూతపెట్టండి. రోజుకి 2 కేజీల వ్యర్థలు మించికుండా చూసుకోవాలి.

→

ప్రతిసారి చెత్త వేయగానే దానిపై కంపోస్టు లేదా మట్టి పొరను వేయండి.

→

రెండు రోజులకోసారి కుండలో వేసిన వ్యర్థాలను బాగా కలపాలి.

↓

ఒక వారం రోజుల తర్వాత కుండలో పురుగులను చూడవచ్చు. ఇవి కంపోస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి సహాయపడతాయి. వాటిని చంపే ప్రయత్నం మీరు చేయవద్దు, 3 వారాల తర్వాత వాటంతటవే చనిపోతాయి.

→

కుండ నిండిన తర్వాత, రెండో కుండను ఇదే తరహాలో ఉపయోగించండి. రెండో కుండ నిండే సమయానికి మొదటి కుండలోని వ్యర్థాలు కంపోస్టుగా సిద్ధమవుతుంది

→

కుండలో తేమ ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ కుండలో నీళ్లు ఎక్కువయితే నీటిని పీల్చుకోవడానికి చెక్క పొట్టు లేదా ఎండిన ఆకులు వేయవచ్చు.

↓

వర్షాకాలంలో వాననీళ్లు కుండలోకి పడకుండా ఉండడానికి కుండలపై ప్లాస్టిక్ కవర్ ఉంచి పైన ఇటుక పెట్టండి.

→

పుల్లని పెరుగు లేదా మజ్జిగ కంపోస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది

→

లీచేట్ గురించి చిట్కాలు

లీచేట్ సేకరించే కంటైనర్లో కొంచెం ఉప్పు ఉంచండి. ఇది కీటకాలను చుట్టూ తిరగకుండా నిరోధిస్తుంది. లీచేట్‌ను నీటితో కరిగించి మొక్కలకు కంపోస్ట్‌గా ఉపయోగించవచ్చు కీటకాలు కొనసాగితే, రెండు కర్పూరం బిల్లలను 25 మి.లీ నూనెలో కరిగించాలి మరియు ఈ నూనెను కుండ మీద బ్రష్ తో వేయాలి

https://www.youtube.com/watch?v=1o4y8tCaw0A

CDMA

కుండ కంపోస్టింగ్

2 కిలోల తడి చెత్తను మించకుండా కుండ లో వేయాలి

చెత్త పై మట్టి పొర /కంపోస్ట్ వేయాలి

2 రోజులకొకసారి వ్యర్థాలను బాగా కలపాలి

ఒక వారం రోజుల తర్వాత పురుగులు వస్తాయి ,కాని చంపవద్దు

ఇదే తరహాలో రెండవ కుండ లో వ్యర్థాలను వేయడం స్టార్ట్ చేయాలి

కుండలో తేమ ఉండేలా చూసుకోవాలి

వర్షాకాలంలో నీరు లోపలి పోకుండా ప్లాస్టిక్ కవర్ కప్పాలి

పుల్లని పెరుగు /మజ్జిగ కలపాలి కంపోస్టింగ్ ఇది ప్రక్రియను వేగవంతం చేస్తుంది

60 -75 లలో కంపోస్ట్ సిద్ధం

ఖంబా కంపోస్టింగ్



అనుకూల పద్ధతి

రోజుకు 2 కిలోల తడి వ్యర్థాలను ఉత్పత్తి చేసే యూనిట్ల కోసం పనిచేస్తుంది

అవసరమైన మౌలిక సామగ్రి

- 30 సె.మీ వ్యాసార్థం, ఎత్తు కల్గిన 3 మట్టి కుండలు కావాలి. రెండు కుండలు అడుగు పై భాగం లేకుండా ఉండాలి.
- మూడవ కుండకు అడుగు భాగం ఉండాలి. ఒక మూత 1వ కుండపైకి కావాలి. 3వ కుండపై అడుగు భాగం లేని రెండవ కుండను ఉంచాలి. రెండవ కుండ పై భాగంలో ఒక జాలిని మూతలాగా పెట్టి దానిపైన న్యూస్‌పేపరు ఉంచండి. ఇప్పుడు రెండవ కుండపై మొదటి కుండను పెట్టండి. మొదటి కుండపై మూతను పెట్టండి.పాత న్యూస్‌పేపర్లు
- పాత న్యూస్‌పేపర్లు
- చేతి పంప్/స్ప్రేయర్
- కంపోస్ట్/చెక్క పొట్టు
- పొడవాటి స్టీల్ ఫోర్క్

సుమారు 90 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

ఖంబా కంపోస్టింగ్ ప్రక్రియ

మొదటి మరియు రెండవ కుండ క్రింది భాగాన్ని మెష్ వైరింగ్/ జాలి మీద న్యూస్‌పేపర్లు పరవండి. ఇలా చేయడం వల్ల నీళ్లు తప్ప ఇంకా ఏమి కూడా క్రింది కుండ కిందకు వెళ్లకుండా ఉంటుంది

→ ఒకదానిపై ఒకటిగా కుండలను పేర్చాలి. మూడవ కుండని అన్నిటి కంటే కింద ఉంచాలి.

→ పైనున్న కుండలో వంటింటి వ్యర్థాలు వేయడం ప్రారంభించండి. ఒక పొర చెత్త వేసిన తర్వాత దానిపై పల్చని బయో కల్చర్ పిచికారి చేయండి. (బయో కల్చర్ మరియు నీటి నిష్పత్తి 1:50గా ఉండాలి)

→ బయో కల్చర్ ని కలిపే నీళ్లలో క్లోరిన్ లేకుండా చూసుకోవాలి. నీటిలో క్లోరిన్ లేకుండా చేయాలంటే ఆ నీటిని గిన్నెలో పోసి రెండు రోజులపాటు మూతలేకుండా తెరిచి ఉంచాలి.

→ పైనున్న కుండ ముప్పావు వంతు నిండిన వెంటనే ఆ కుండను మధ్య కుండ ఉన్న స్థానంలోకి మార్చి, రెండో కుండలో వ్యర్థాలు వేయడం మొదలుపెట్టాలి.

→ దిగువనున్న న్యూస్‌పేపర్లు చిరగకుండా, ప్రతీ రెండు రోజులకోసారి వ్యర్థాలను బాగా కలపండి. →



ఖంబా కంపోస్టింగ్ ప్రక్రియ

రెండవ కుండలో వ్యర్థాలు వేస్తున్న సమయంలో, మొదటి కుండలో కంపోస్టింగ్ ప్రక్రియ మొదలవుతుంది. రెండో కుండ ముప్పావు వంతు నిండే సరికి, మొదటి కుండలోని కంపోస్ట్ ఉపయోగించేందుకు సిద్ధమవుతుంది

ఇప్పుడు మళ్లీ 2వ కుండ స్థానంలో 1వ కుండ పెట్టండి. వ్యర్థాలన్నీ 1వ కుండలోనే వేయాలి. ముప్పావు వంతు నిండే వరకు దాంట్లో వ్యర్థాలు వేయాలి. ఆ తర్వాత మళ్లీ వాటి స్థానాలు మార్చాలి.

ఒక కుండ పూర్తిగా నిండేంత వరకు ఈ ప్రక్రియ పునరావృతం చేయండి. ఆ తర్వాత అందులోని పదార్థాలను కిందనున్న 3వ కుండలో వేయండి. 3వ కుండ ముప్పావు వంతు నిండేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగించండి.

ఒకసారి పూర్తయిన తర్వాత కంపోస్టు కోసం చివరి కుండలోని పదార్థాలను జల్లెడ పట్టి మిగిలిన పదార్థాలను తిరిగి కుళ్లిపోయేందుకు పైనున్న కుండలో వేయండి.



https://www.youtube.com/watch?v=cReeLzYBPTY

ఖంబా కంపోస్టింగ్ ప్రక్రియ



https://www.youtube.com/watch?v=cReeLzYBPTY

మెష్ వైరింగ్/ జాలి మీద న్యూస్‌పేపర్లు పరవండి

పైనున్న కుండలో వంటింటి వ్యర్థాలు వేయడం ప్రారంభించండి

ఒక పొర చెత్త వేసిన తర్వాత దానిపై పల్చని బయో కల్చర్ పిచికారి చేయండి

పైనున్న కుండ ముప్పావు వంతు నిండిన వెంటనే, రెండో కుండలో వ్యర్థాలు వేయడం మొదలుపెట్టాలి.

ప్రతీ రెండు రోజులకోసారి వ్యర్థాలను బాగా కలపండి.

రెండవ కుండలో వ్యర్థాలు వేస్తున్న సమయంలో, మొదటి కుండలో కంపోస్టింగ్ ప్రక్రియ మొదలవుతుంది

ఒక కుండ పూర్తిగా నిండేంత వరకు ఈ ప్రక్రియ పునరావృతం చేయండి

కుండలోని పదార్థాలను జల్లెడ పట్టి మిగిలిన పదార్థాలను తిరిగి కుళ్లిపోయేందుకు పైనున్న కుండలో వేయండి.

వంటింటి బుట్ట కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- 5 నుంచి 6 సభ్యులున్న కుటుంబానికి ఇది సరిపోతుంది.

అవసరమైన మౌలిక సామగ్రి

- మూతతో కూడిన ఒక 25 లీటర్ల ప్లాసిక్ డబ్బా
- ప్లాస్టిక్ గ్రో బ్యాగులు
- ఒక చిన్న తాపీ
- చిన్న ఫోర్క్

సుమారు 30 నుండి 45 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

వంటింటి బుట్ట కంపోస్టింగ్ ప్రక్రియ

బుట్ట లోపల ప్లాస్టిక్ గ్రోబ్యాగ్ ఉంచండి..

→ మొదటిగా వేసే పదార్థాలనును బయో ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడేలా ఒక ఇంచు మందంతో పరవండి*

→ ఆ స్టార్టర్ పొరపై చెత్తను పరవండి

→ వ్యర్థాలపై పల్చని బయో కల్చర్ చల్లండి. మూడో రోజు తర్వాత కొత్త పొర మరియు పాత పొరను ఫోర్క్ సాయంతో బాగా కలపండి

→ బుట్ట నిండేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగించండి

→ గ్రో బ్యాగ్‌ను ముడేసి, దాన్ని పక్కన పెట్టండి.

→ ఇప్పుడు రెండో గ్రో బ్యాగును బుట్టలో ఉంచి, ఇదే ప్రక్రియను కొనసాగించండి

→ రెండో బ్యాగు కూడా నిండిన తర్వాత దాన్ని కూడా తొలగించి ముడేసి పక్కన పెట్టండి. ఇప్పుడు మొదటి బ్యాగు ముడి తీసి, దాన్ని మళ్లీ ఉపయోగించడం ప్రారంభించండి. ఒక వేళ వ్యర్థాలు రోజుకి 2 కేజీలకు మించి ఉంటే గ్రో బ్యాగుల సంఖ్య పెంచండి, నిండిన తర్వాత గ్రోబ్యాగ్ కనీసం 20 రోజులు పక్కన ఉంచాలి

* సిద్ధం చేసుకున్న బయోకంపోస్ట్ లేదా బయో కల్చర్‌తో శుద్ధి చేసిన చెక్కపొట్టును స్టార్టర్ మెటీరియల్‌గా ఉపయోగించవచ్చు. చెక్క పొట్టుకు పల్చని బయోకల్చర్ కలపండి (బయోకల్చర్ నీటి నిష్పత్తి 1:50). దీన్ని బ్యాగులో ఉంచి ముడివేయాలి. రెండు రోజుల తర్వాత చెక్క పొట్టు మిశ్రమం బ్యాక్టీరియా కారణంగా వేడిగా మారుతుంది. ఈ వేడి మిశ్రమాన్ని స్టార్టర్‌గా ఉపయోగించాలి.

మోస్ పిట్ కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- 5 నుండి 6 మంది సభ్యులతో గృహ స్థాయిలో కంపోస్ట్ చేయడానికి అనుకూలం.
- ప్రతి గొయ్యి 6 నెలలు ఒకసారి ప్రత్యామ్నాయంగా ఉపయోగించబడుతున్నందున 2 గుంతలు తవ్వాలి.

అవసరమైన మౌలిక సామగ్రి

- ఒక మీటర్ వ్యాసం మరియు ఒక మీటర్ లోతుతో కూడిన గుండ్రని రెండు గుంతలు

సుమారు 30 నుండి 45 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

మోస్ పిట్ కంపోస్టింగ్



అవసరమైన మౌలిక సదుపాయాల పరిమాణం మరియు వివరణ

- 5గురు సభ్యులు ఉన్న కుటుంబానికి 60 సెం. మీ వ్యాసం, 1 మీ లోతు కలిగిన గుంత.
- నివాసేతర సంస్థలకు గుంత వ్యాసం 1.5 మీ వరకు ఉండాలి.
- మిగిలిన సందర్భాల్లో గుంత లోతు 1 మీటరకు పరిమితం చేయాలి, ఎందుకంటే తక్కువ ఎత్తులో మీథేనోజెనిక్ ప్రక్రియలు తగ్గిపోతాయి.
- గుంత అడుగు భాగం గుండ్రంగా ఉండాలి
- 60 సెం.మీ వ్యాసం కలిగిన గుంతకి, 75 సెం.మీ వ్యాసం గల కవర్ స్లాబ్ కావాలి
- గృహ అవసరాల కోసం 100 mm గల డయా పీవీసీ పైప్, పెద్ద గుంతలకు అయితే 200 mm వరకు ఉంచవచ్చు.

మోస్ పిట్ కంపోస్టింగ్ ప్రక్రియ

గుంతలో వ్యర్థాలు వేసే ముందు బ్యాక్టీరియా ఉత్పన్నం అయ్యేందుకు పేడ/కుళ్లిన వ్యర్థాలను గుంతలో వేయవలసి ఉంటుంది.

→

ప్రతీ రోజు తెరిచిన పైపులు ద్వారా వ్యర్థాలను గుంతలోకి వేయాలి. ఆ తర్వాత, పైప్ చివర్లు గట్టిగా మూసేయాలి.

→

వారానికోసారి 35° నుంచి 45°C వేడి నీటిని పోయడం ద్వారా కుళ్లిపోయే ప్రక్రియ వేగవంతమవుతుంది.

→

అప్పుడప్పుడు బ్యాక్టీరియా ఉత్పన్న కారకాలు లేదా పేడ మిశ్రమాన్ని పోయడం మంచిది.

→

ఈ గుంతలను ఆరు నెలలకొకటి చొప్పున ఉపయోగించాలి.

హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు

- కుటుంబస్థాయి కంపోస్టింగ్ పద్దతులు
- సామూహిక స్థాయి కంపోస్టింగ్ పద్దతులు

సమూహ స్థాయిలో - కంపోస్టింగ్ పద్ధతులు

రోటరీ డ్రమ్ కంపోస్టింగ్
డ్రమ్ కంపోస్టింగ్
సేంద్రీయ వ్యర్థ కంపోస్టర్
స్టీల్ మెష్ కంపోస్టర్

రోటరీ డ్రమ్ కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- 10 గృహాల వరకు అనుకూలం, రోజువారీ వ్యర్థాలు 10 కిలోల వరకు ఉంటాయి

అవసరమైన మౌలిక సామగ్రి

- 250 లీటర్ల సామర్థ్యం గల రోటరీ డ్రమ్

సుమారు 15 నుండి 20 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

రోటరీ డ్రమ్ కంపోస్ట్ ప్రక్రియ

చెత్తను చిన్న చిన్న ముక్కలుగా చేసి డ్రమ్‌లో వేయాలి

→ డ్రమ్‌కున్న హ్యాండిల్‌ను తిప్పి రోజు చెత్తను కలపాలి.

→ రోజుకి రెండు నుంచి మూడుసార్లు తిప్పాలి.

→ తిప్పిన తర్వాత, డ్రమ్ మూత సగం తెరిచి ఉంచాలి.

→ ఈ ప్రక్రియను 15 రోజుల పాటు కొనసాగించాలి.



https://www.youtube.com/watch?v=1Aj0cEF5FWM

రోటరీ డ్రమ్ కంపోస్ట్ ప్రక్రియ

చెత్తను చిన్న ముక్కలుగా చేసి డ్రమ్ లో వేయాలి

హ్యాండిల్ తిప్పుతూ రోజు చెత్తను కలపాలి

2 -3 సార్లు తిప్పాలి

15 -20 రోజులలో కంపోస్ట్ సిద్ధం



డ్రమ్ కంపోస్టింగ్

అనుకూల పద్ధతి

- సంస్థలకు లేదా పెద్ద సంఖ్యలో అపార్టుమెంటులకు ఉపయోగపడుతుంది

అవసరమైన మౌలిక సామగ్రి

- 50 లీటర్ల సామర్థ్యం కలిగిన 2 డ్రమ్ములు
- డ్రమ్ పెట్టడం కోసం స్టాండు
- ఒక ట్యాప్
- 5 లీటర్ల సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ డబ్బా
- ప్లాస్టిక్ నెట్ బ్యాగులు
- రెండు ఇటుకలు

15-25 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

డ్రమ్ కంపోస్ట్ ప్రక్రియ

ఒక ప్లాస్టిక్ డ్రమ్ తీసుకొని దాని అడుగు భాగంలో నల్లాను అమర్చండి.

ప్లాస్టిక్ డబ్బా క్రింద భాగంలో పట్టేలా, డ్రమ్‌ని తగిన ఎత్తు కలిగిన ఒక పెడస్టల్‌పై ఉంచండి.

నీటిలో తగిన మొత్తంలో కల్చర్ కలిపి, ద్రవరూప కల్చర్ సిద్ధం చేయండి (80 - 100 కేజీల వ్యర్థాల శుద్ధికి 3 లీటర్ల నీటిలో 250 ఎం. ఎల్ కల్చర్ కలపండి)

కేవలం తడి చెత్తను మాత్రమే నెట్‌బ్యాగ్‌లో వేయండి. పేపర్లు లేదా ఇతర కుళ్ళిపోని పదార్థాలు ఏది కూడా అందులో వేయకూడదు.

చేతులకు గ్లౌజులు ధరించి, పెద్ద కంటెయినర్‌లో సిద్ధం చేసుకున్న బయో కల్చర్ వేసి చెత్తను బాగా కలపండి.

ట్యాప్‌కు అడ్డంకి ఏర్పడకుండా డ్రమ్ములోని బ్యాగులపై కొన్ని ఇటుకలు పెట్టండి. (చిత్రాన్ని చూడండి).

ద్రావణం కలిపిన చెత్తను ప్లాస్టిక్ నెట్ బ్యాగుల్లో (వలలాంటి సంచులు) పెట్టి, అది నిండిన తర్వాత ప్లాస్టిక్ తాడుతో మూతని కట్టేయండి.

ఆ ప్లాస్టిక్ నెట్ బ్యాగులు డ్రమ్‌లో పెట్టండి. డ్రమ్ నిండేంత వరకు ఇదే ప్రక్రియను కొనసాగించండి.

డ్రములో మిగిలిన సొల్యూషన్‌ను పైనుంచి డ్రమ్‌లో పోసి డ్రమ్ మూతపెట్టండి.



డ్రమ్ కంపోస్ట్ ప్రక్రియ

డ్రమ్ పైపు నుంచి అన్ని ప్లాస్టిక్ డబ్బాలను కలుపుతూ ఒక పైపును ఏర్పాటు చేయండి.

ద్రవ సేకరణ కోసం కుళాయి తెరవండి.

మూడు రోజుల వరకు సేకరించిన ద్రావణాన్ని తిరిగి డ్రమ్‌లో పోయండి. అలాగే, ఆ మూడు రోజుల కి కంపోస్టింగ్ ఏకరీతిలో అవుతుందా లేదా పరిశీలించండి. ఒక వేల ఏకరీతిన కంపోస్టింగ్ కానీ యెడల మళ్ళి కొద్దిగా బయో కల్చర్ ద్రావణాన్ని డ్రమ్ లో పోయండి.

ద్రవాన్ని డ్రమ్ లో పోసిన తరువాత డబ్బాను తిరిగి కుళాయి క్రింద ఉంచండి.

కంపోస్టింగ్ సమయంలో, ఈ ప్రక్రియలో వాసన రావడం మొదలైతే, డ్రమ్ పైభాగం నుండి మరికొంత బయో కల్చర్ మిశ్రమాన్ని (నీటితో కలిపి) కలపండి. దుర్వాసన పెరుగుదల కంపోస్టింగ్ సరిగా జరగడం లేదని సూచిస్తుంది.

కంపోస్టింగ్ యొక్క 20 వ రోజున, డ్రమ్ నుండి అన్ని నెట్ బ్యాగ్లను తీసివేసి, ఆరబెట్టడానికి భూమి మీద నెట్ బ్యాగ్ కంటెంట్లను ఉంచండి.

డ్రమ్ లోపల మిగిలి ఉన్న ద్రవం కూడా ద్రవ కంపోస్ట్ కాబట్టి దానిని కూడా డబ్బాలో సేకరించండి.

కంపోస్ట్ మిశ్రమాన్ని 2 రోజులు ఆరబెట్టిన తరువాత, జల్లెడ పట్టండి. అలా సేకరించినదే ఘన కంపోస్ట్.

సేంద్రీయ వ్యర్థ కంపోస్టర్

అనుకూల పద్ధతి

- OWC సాంకేతికత 10-15 గృహాలకు పని చేస్తుంది
- యాంత్రిక సేంద్రీయ వ్యర్థ కంపోస్టర్ (OWC) యొక్క ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 100 కిలోల నుండి 5000 కిలోల తడి వ్యర్థాల వరకు ఉంటుంది.

అవసరమైన మౌలిక సామగ్రి

- స్థలం అవసరం - OWC సామర్థ్యాన్ని బట్టి 100 చదరపు మీటర్ నుండి 500 చదరపు మీటర్లు (1076 చదరపు అడుగుల నుండి 5381 చదరపు అడుగులు).
- OWC కోసం షెడ్ / నియమించబడిన స్థలం
- పాత కంపోస్ట్ / మట్టి
- బయో కల్చర్ మిశ్రమం
- కంపోస్ట్ క్యూరింగ్ కోసం ప్లాస్టిక్ ర్యాకులు

24 గంటల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

అయితే, ఈ కంపోస్ట్ ఉపయోగించే ముందు కొన్ని రోజులు స్థిర పడాలి. కంపోస్ట్‌ను ప్లాస్టిక్ డబ్బాలలో వేసి కనీసం ఒక వారం పాటు ఉంచండి (క్యూరింగ్ కాలం ఎంత ఎక్కువ అయితే , కంపోస్ట్ యొక్క నాణ్యత అంత మంచిది). ఈ సమయంలో, కంపోస్ట్ ని కొద్దిగా తేమగా ఉంచండి.

సేంద్రీయ వ్యర్థ కంపోస్టర్ ప్రక్రియ

కుళ్ళిపోయే (తడి) వ్యర్థాలను సేంద్రీయ వ్యర్థ కంపోస్టర లో పెట్టడానికి ముందు చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించండి.

→

వ్యర్థాలకు మిశ్రమం మరియు పాత కంపోస్ట్ ని కలపండి..

→

ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ ప్రారంభించిన 24 గంటల తర్వాత కంపోస్ట్ని సేకరించవచ్చు.

↓

సేకరించిన కంపోస్ట్‌ను అరలలో పెట్టి, అది ఆరేవరకు కొన్ని రోజులు అలా వదిలివేయాలి. క్యూరింగ్ సమయంలో, అవసరమైన తేమను నిలుపుకోవటానికి నీటిని కొద్ది కొద్దిగా చల్లాలి.

→

తయారైన కంపోస్ట్ తోటకు ఉపయోగించవచ్చు.



https://www.youtube.com/watch?v=1Aj0cEF5FWM

Source: http://www.abtechflow.in/organic-eco-waste-composter.html

స్టీల్ మెష్ కంపోస్టర్

అనుకూల పద్ధతి

- ఇళ్ల సమూహం విషయంలో ఈ సాంకేతికత పనిచేస్తుంది.
- ఒక యూనిట్ రోజుకు 50 కిలోల వ్యర్థాలను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

అవసరమైన మౌలిక సామగ్రి

- స్థలం అవసరం – 500 చదరపు మీటర్లు (5381 Sq.ft)
- కంపోస్టర్ కోసం షెడ్ / నియమించబడిన స్థలం
- సిమెంట్ స్లాబ్‌లు
- పైభాగానికి స్టీల్ మెష్ ప్లేట్ (కంపోస్ట్ పరిమాణానికి సమానంగా ఉండాలి)
- స్టీల్ మెష్ రింగ్ (కంపోస్టర్ లోపల వ్యవస్థాపించడానికి).
- రంపపు పొట్టు.

30 రోజుల క్యూరింగ్ సమయంతో పాటుగా మరో 30 రోజుల్లో కంపోస్ట్ సిద్ధంగా ఉంటుంది

స్టీల్ మెష్ కంపోస్టర్ ప్రక్రియ

సిమెంట్ స్లాబ్‌ల తో ఒక ప్లాటుఫామ్‌ను ఏర్పాటు చెయ్యండి.

→ ప్రతి స్లాబ్ మధ్య కొంత ఖాళీని వదిలివేయండి, తద్వారా లీచేట్ ఏదైనా ఉంటే, సులభంగా పడిపోతుంది.

→ దిగువ నుండి ఎలుకల ప్రవేశాన్ని నివారించడానికి స్లాబుల పైన స్టీల్ మెష్ ప్లేట్ ఉంచండి.

→ 2.5 అడుగుల ఎత్తు (ఓపెన్ సిలిండర్) కలిగిన స్టీల్ మెష్ రింగ్ చేయండి.

→ ఈ స్టీల్ మెష్ రింగ్ నీ సిమెంట్ ప్లాట్‌ఫాంపై ఉంచండి.

→ పరిసరాలలో వ్యర్థాలు చిల్లకుండా ఉండటానికి రింగు గోనె సంచితో చుట్టండి

→ ఇది ఎలుకలను వ్యర్థాల్లో(కుప్ప)కి రానివ్వకుండా నిరోధిస్తుంది

→ వేరు చేసిన వంటగది వ్యర్థాలను సేకరించండి.

→ అదనపు తేమను పీల్చుకోవడానికి దానిపై కొద్దిగా రంపపు పొట్టును చల్లండి.

https://www.youtube.com/watch?v=Tj_goluMKO8&feature=youtu.be&ab_channel=judopuff

Source: https://www.pdotwolf.com/shop/garden/composters/500ltr-garden-waste-compost-bin-wire-mesh/

స్టీల్ మెష్ కంపోస్టర్ ప్రక్రియ

కంపోస్టర్ దిగువన (కనీసం 8 -10 అంగుళాలు) పొడి ఆకులతో మందటి పొరను పరచండి. ఇది, పై పొరల నుండి కిందికి వచ్చే తేమను పీల్చుకుంటుంది.

→ ఒక పొరకు పొరకు మధ్యలో కుళ్ళే మరియు పొడి ఆకులను జోడించండి.

→ వాసన, ఈగలు, దోమలు మరియు ఎలుకలను నివారించడానికి పై భాగంలో ఎల్లప్పుడూ పొడి ఆకులను ఉంచవలసి ఉంటుంది.

→ కంపోస్టర్‌ను ను సుమారు 15-20 రోజులు తరువాత కలపండి.

→ 30 రోజులు పాటు దాన్ని ఆరబెట్టాలి.

→ మొత్తంగా 45 రోజుల తరువాత, కంపోస్ట్ సిద్ధం అవుతుంది. దానిని జల్లెడ పట్టి వాడుకోవచ్చు.

→ పూర్తిగా కంపోస్ట్ కానీ భాగాలను తిరిగి కంపోస్ట్ చేయవలసి ఉంటుంది.

→ ఈ స్థలాన్ని శుభ్రంగా, గాలి అందే ప్రదేశంలో, ఎండ మరియు వర్షం నుండి కాపాడటానికి మూసి ఉంచండి.

వివిధ సాంకేతిక పద్ధతుల సారాంశ పట్టిక

పద్ధతి	అనుకూల పద్ధతి	వేసే వ్యర్థాల పరిమాణం (రోజుకు)	ప్రక్రియ రకం	కాల వ్యవధి
వ్యక్తిగత గృహ యూనిట్ల కోసం కంపోస్టింగ్ పద్ధతులు				
గుంత కంపోస్టింగ్	5-6 మంది సభ్యుల కుటుంబానికి	గరిష్టంగా 700 కిలోగ్రాములు	సులభం	120 – 180 రోజులు
కుండ కంపోస్టింగ్	రోజుకు 1 నుండి 2 కిలోల వ్యర్థాలను ఉత్పత్తి చేసే యూనిట్లు	1 to 2 కిలోగ్రాములు	సులభం	60 – 75 రోజులు
ఖంబా / మట్కా / మూడు నాళాల కంపోస్టింగ్	వ్యక్తిగత కుటుంబాలు	2 కిలోగ్రాములు	సులభం	సుమారు 90 రోజులు
వంటింటి బుట్ట కంపోస్టింగ్	వ్యక్తిగత కుటుంబాలు	2 కిలోగ్రాములు	మధ్యస్తంగా సులభం	రోజులు
మోస్ పిట్ కంపోస్టింగ్	వ్యక్తిగత కుటుంబాలు	0.7 కిలోగ్రాములు	కష్టం	30 – 45 రోజులు
సంఘం మరియు నివాసేతర సంస్థలు / బల్క్ వేస్ట్ జనరేటర్లులకు కంపోస్టింగ్ పద్ధతులు				
రోటరీ డ్రమ్ / నాళాల కంపోస్టింగ్	10 కుటుంబాల వరకు	10 కిలోల వరకు	సులభం	15 to 20 రోజులు
డ్రమ్ కంపోస్టింగ్	10 - 15 కుటుంబాల వరకు	80 - 100 కిలోల వ్యర్థాలు	మధ్యస్తంగా సులభం	22 to 25 రోజులు
సేంద్రీయ వ్యర్థ కంపోస్టర్	పెద్ద సంఖ్యలో అపార్టుమెంట్లు మరియు సంస్థలు	100 – 5000 కిలోలు	సులభం	24 గంటలు మరియు OWC నుండి సేకరించిన కంపోస్ట్ కొన్ని రోజులు స్థిరపడటానికి ఉంచాలి
స్టీల్ మెష్ కంపోస్టర్	ఇళ్ల సమూహం	50 కిలోలు	కష్టం	30 రోజులు

కంపోస్ట్‌కు అనువైనవి తడి వ్యర్థాల రకాలు

లోపలికి వెళ్ళవలసినవి		లోపలికి వెళ్లకూడనివి
పచ్చని వ్యర్థాలు	గోధుమ రంగు వ్యర్థాలు	
కూరగాయల తొక్కలు	మొక్కజొన్న కాండాలు	బూజు పట్టే వండిన ఆహారం
కుళ్ళిన పండ్లు	వార్తాపత్రికలు (ముక్కలు చేసినవి)	కొవ్వు గలిగిన ఆహార పదార్థాలు
వాడిన కాఫీ పొడి	ఎండిన ఆకులు	మిగిలిపోయిన మాంసం, జున్ను
టీ ఆకులు (తేయాకు)	బెరడు	రసాయనికంగా చికిత్స చేసిన పండ్ల తొక్కలు
పెంపుడు జంతువుల నుండి వచ్చే వ్యర్థాలు	గడ్డి	చేపలు మరియు బొక్కలు
గుడ్డు పెంకులు	చెక్క ముక్కలు	ప్లాస్టిక్ పదార్థం
టీ బాగ్స్ మరియు చాయ్ పత్తా	సంవిధాన పరచని డబ్బాలు / అట్టముక్కలు	పాల ఉత్పత్తుల వ్యర్థాలు
పేపర్ టిశ్యులు మరియు న్యాప్‌కిన్లు		బొగ్గు పొడి లేదా బూడిద
కత్తిరించిన గడ్డి		ప్లాస్టిక్ ఫిల్ముతో చేసిన డబ్బాలు మరియు అట్టముక్కలు, రసాయన ఆధారిత క్లీనర్‌తో ఉపయోగించే పేపర్ న్యాప్‌కిన్లు.
		గడ్డిపరక, ప్లాస్టిక్ సంచులు కట్టే ముక్కలు.
		లోహం
		విష రసాయన పదార్థాలు

మంచి కంపోస్ట్ ను గుర్తించడం ఎలా?

- మంచి కంపోస్ట్ - మంచి కంపోస్ట్ దాని రంగు మరియు వాసన ద్వారా గుర్తించబడుతుంది; ఇది ముదురు గోధుమ నుండి నలుపు రంగులో ఉండాలి, ఇది దుర్వాసన రాదు.

- ఇది చక్కగా కణికగా ఉండాలి, దానిలో 90% (0.4 మిమీ జల్లెడ ద్వారా) జల్లెడ పడుతుంది.

మొక్కలు లేదా తోటలలో ఉపయోగించవచ్చు

పంపిణీ చేసుకోవచ్చు

తరచుగా ఉత్పన్నమయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కారాలు

సమస్య	కారణం	పరిష్కారం
కుప్ప తడిగా మరియు దుర్వాసనతో ఉంది	• అదనపు తేమ • సంపీడనం	• గోధుమ రంగు వ్యర్థాలను కలపండి. • కుప్పను తిరిగేయండి / మళ్లేయిడం • కుప్ప మధ్యలో కొత్త వ్యర్థాలను వేయండి
కుప్ప పొడిగా ఉంది	• గోధుమ రంగు వ్యర్థాలు ఎక్కువగా ఉండటం • అతి తక్కువ నీరు	• తాజా వంట వ్యర్థాలను జోడించండి • నీటితో తేమను పెంచండి • ఆవిరవడాన్ని (ఎవాపోరేషన్) తగ్గించడానికి కుప్పను మూసి ఉంచండి.
కుప్ప చల్లగా ఉంది.	• నైట్రోజన్ ఎక్కువగా ఉండటం	• గడ్డి పరకలు మరియు వంటింటి వ్యర్థాలు వంటి ఆకుపచ్చ పదార్థాలను జోడించండి.
కుప్ప తెగుళ్ళను ఆకర్షిస్తుంది	• అనుచితమైన పదార్థం జోడించబడింది మరియు పేలవమైన మూత.	• గ్రీజు, నూనెలు, మాంసాలు, రొట్టెలు మొదలైనవి కలపడం (చేయదగినవి మరియు చేయకూడనివి చూడండి) నివారించాలి. • ఆహార వ్యర్థాలను కప్పి ఉంచటకు మట్టి లేదా గోధుమ రంగు పదార్థాన్ని జోడించండి. • కుప్ప మధ్యలో వంట వ్యర్థాలను ఉంచుటకు.
తక్కువ ఉష్ణోగ్రత	• అతి చిన్న కుప్ప. • అతి తక్కువ తేమ • తక్కువ ప్రసరణ	• కుప్ప పరిమాణాన్ని పెంచండి • నీరు చేర్చి కుప్పను కలియ తిప్పండి. • కుప్పను కలియ తిప్పండి.
కుప్ప ఈగలను ఆకర్షిస్తుంది	• ఆహార వ్యర్థాలపై సరిపోని మూత	• ఆకుపచ్చ పదార్థాన్ని గోధుమ రంగు వ్యర్థాలతో కప్పండి • వంట వ్యర్థాలను కుప్ప మధ్యలో ఉంచండి.

హోమ్ కంపోస్టింగ్ అమలు చేయు విధానం

- హోమ్ కంపోస్టింగ్ పర్యవేక్షణ సెల్ ఏర్పాటు చేయడం
- అవగాహన కల్పించు విధానం
- యూనిట్లను గుర్తించడం
- శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల
- స్థానిక భాగస్వామ్యాలను తయారు చేయుట
- పురపాలక సంఘాల స్థాయి సెల్ విధి - విధానాలు
- పర్యవేక్షణ మరియు నివేదిక

రాష్ట్ర స్థాయి హోమ్ కంపోస్టింగ్ పర్యవేక్షణ సెల్

రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్ కార్యకలాపాల అమలుకు CDMA నాయకత్వం వహిస్తుంది మరియు ఈ క్రింది సభ్యులు ఉంటారు:

స్టేట్ హోమ్ కంపోస్టింగ్ సెల్
జాయింట్ డైరెక్టర్, CDMA
ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (SWM) నిపుణుడు, స్వచ్ఛ భారత్ మిషన్ (SBM) విభాగం
స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ (SMC), MEPMA
కంపోస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (CDO), CDMA

రాష్ట్ర స్థాయి సెల్ లో వారానికి ఒకసారి నగరాలతో సమీక్ష సమావేశాలను నిర్వహించాలి

పురపాలక సంఘుల స్థాయి హోమ్ కంపోస్టింగ్ సెల్

- క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహించాలి
- పౌరులకు సహాయ కేంద్రాల లాగా కూడ ఉపయోగించబడుతుంది

సెల్ లో ఈ క్రింది వారు అధికారులు సభ్యులుగా ఉంటారు.

అమలు, పర్యవేక్షణ మరియు రాష్ట్ర స్థాయి సెల్ రిపోర్టింగ్ కోసం నోడల్ అధికారి

మున్సిపల్ కార్పొరేషన్ల కోసం	మునిసిపాలిటీలకు
మున్సిపల్ కమిషనర్	మున్సిపల్ కమిషనర్
మెడికల్ హెల్త్ ఆఫీసర్	టౌన్ మిషన్ కోఆర్డినేటర్
ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్
టౌన్ మిషన్ కోఆర్డినేటర్	సానిటరీ ఇన్స్పెక్టర్ / శానిటరీ సూపర్వైజర్
సానిటరీ ఇన్స్పెక్టర్ / శానిటరీ సూపర్వైజర్	కమ్యూనిటీ ఆర్గనైజర్ / రిసోర్స్ పర్సన్
కమ్యూనిటీ ఆర్గనైజర్ / రిసోర్స్ పర్సన్	

సెల్ ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించాలి.

నగర స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ కోసం యూనిట్ల గుర్తింపు

హోమ్ కంపోస్టింగ్ కార్యకలాపాల అమలు దశలవారీగా చేపట్టడం

–	నగరం వ్యక్తిగత గృహాలు, నివాస సంక్షేమ సంఘాలు, సంస్థాగత సంస్థలు మరియు బల్క్ వేస్ట్ జనరేటర్లు (BWG లు) మిశ్రమాన్ని గుర్తించడం
–	మొత్తం కుటుంబాలలో కనీసం 10% మరియు BWG లలో 50% మొదటి దశలో లక్ష్యంగా ఉండాలి
–	స్థలం లభ్యత మరియు యజమానులు / నిర్వాహకుల సుముఖత ఆధారంగా నగరం యూనిట్లను ఖరారు చేయడం

నగరంలో హోమ్ కంపోస్టింగ్ అమలు చేసే మార్గాలు

1. CRPల ద్వారా అమలు

- CRPs తప్పనిసరిగా చేయవలసినవి:
  - అవగాహన కల్పించడం
  - యూనిట్లను గుర్తించడం
  - ఉత్తమ సాంకేతికతలపై యజమానులకు / నిర్వాహకులకు మార్గనిర్దేశం చేయడం

2. SLFల ద్వారా అమలు

- SLF/TLF తప్పనిసరిగా చేయవలసినవి :
- తగిన కంపోస్టింగ్ పద్ధతిని ఎంచుకోవడంలో యూనిట్లకు శిక్షణ ఇవ్వడం మరియు సహాయం చేయడం
- యజమానులు / నిర్వాహకులకు మద్దతు
- ఇతర స్వయం సహాయక సంఘ సభ్యులలో అవగాహన కల్పించడం

3. కంపోస్ట్ మార్ట్ను ఏర్పాటు చేయుట

- కంపోస్ట్ మార్ట్ అంటే కంపోస్టింగ్ కోసం అవసరమైన పదార్థాలు మరియు పరికరాలు అందుబాటులో ఉంచబడిన ప్రదేశం.
- కంపోస్ట్ మార్ట్ నిర్వహణలో నిమగ్నమైన స్వయం సహాయక సంఘాలు దాని ఉపయోగం గురించి కొనుగోలుదారులకు మార్గనిర్దేశం చేయడం

మున్సిపల్ అధికారులు మరియు CRPలచే హోమ్ కంపోస్టింగ్ పైన శిక్షణ

యూనిట్ యజమానులు / నిర్వాహకులు	SLF & SHG సభ్యులు
శిక్షణ విషయసూచికలో ఈ క్రిందివి ఉంటాయి: • మూల విభజన మరియు కంపోస్టింగ్ యొక్క ప్రాముఖ్యత • అందుబాటులో ఉన్న కంపోస్టింగ్ పద్ధతులు • కంపోస్టింగ్ కోసం అనుసరించాల్సిన చర్యలు • కంపోస్టింగ్ లో చేయవలసినవి మరియు చేయకూడనివి	శిక్షణ విషయసూచికలో ఈ క్రిందివి ఉంటాయి: • యూనిట్ యజమానులలో అవగాహన కల్పించడం • హోమ్ కంపోస్టింగ్ సాధన కోసం అవసరమైన పరికరాలు • కంపోస్టింగ్ లో చేయవలసినవి మరియు చేయకూడనివి • కంపోస్ట్ మార్ట్ ఏర్పాటు మరియు నిర్వహణ

అవగాహన కల్పించు విధానం

ఏ సమాచారం అందించాలి ?

మున్సిపల్ అధికారుల సహకారంతో, సిఆర్‌పిలు ఆర్‌డబ్ల్యుఎలను, సామాన్య ప్రజలను ఈ క్రింది వాటి పైన అవగాహనా కల్పించాలి

- మూల విభజన
- కంపోస్టింగ్ ప్రక్రియ
- కంపోస్టింగ్ పద్ధతులు
- కంపోస్టింగ్ యొక్క ప్రయోజనాలు మొదలగునవి.

అవగాహన కల్పించు విధానం

- డిజిటల్ ప్రసారాలు
- స్థానిక ఛానెల్‌లలో ప్రకటనలు
- సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలు
- ప్రింట్ మీడియా
- దృశ్యరూప ప్రదర్శనలు
- ప్రత్యక్ష ప్రదర్శనలు

విధి - విధానాలు

- మున్సిపల్ కమిషనర్
- టౌన్ మిషన్ కోఆర్డినేటర్
- ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్
- కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్

విధి – విధానాలు - మున్సిపల్ కమిషనర్

మున్సిపల్ కమిషనర్
▪ యుఎల్‌బి స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడం
▪ CRP లకు ID కార్డులు ఇవ్వడం
▪ CRP లను (ప్రతి వార్డు నుండి) ఖరారు చేయడం మరియు ఇంటి కంపోస్టింగ్ కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడానికి నోడల్ అధికారిని (ప్రాధానంగా శానిటరీ ఇన్స్పెక్టర్ / సూపర్వైజర్) నియమించడం
▪ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ మరియు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ తయారుచేసిన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడం
▪ హోమ్ కంపోస్టింగ్ కోసం యూనిట్ల జాబితా (గేటెడ్ కమ్యూనిటీలు; అపార్ట్మెంట్ మరియు ఇతర బల్క్ వ్యర్థ జనరేటర్లు) ఖరారు చేయడం
• నగరంలో హోమ్ కంపోస్టింగ్ అమలు చేసే మార్గాలను ఖరారు చేయడం
• కంపోస్ట్ మార్ట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం (ఒకవేళ మునిసిపాలిటీ / మున్సిపల్ కార్పొరేషన్ కంపోస్ట్ మార్ట్ స్థాపించడానికి సిద్ధంగా ఉన్నట్లయితే)
• హోమ్ కంపోస్టింగ్‌పై వార్డ్ స్థాయి అవగాహన కార్యక్రమాల సమీక్ష మరియు పర్యవేక్షణ
• క్షేత్ర స్థాయి కార్యకలాపాల యొక్క రోజువారీ పురోగతిని సమీక్షించడం
• పురోగతిని వారపు ప్రాతిపదికన రాష్ట్ర స్థాయి హోమ్ కంపోస్టింగ్ సెల్‌కు సమర్పించడం

పురపాలక సంఘం అధికారుల విధి - విధానాలు

విధి - విధానాలు	టౌన్ మిషన్ కోఆర్డినేటర్	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్
▪ హోమ్ కంపోస్టింగ్ సెల్ ఏర్పడటానికి సూచనలను సిద్ధం చేయడం		
▪ క్షేత్ర స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ కార్యకలాపాల అమలు మరియు పర్యవేక్షణ కోసం, CRP లను (ప్రతి వార్డు నుండి) గుర్తించడం / నామినేట్ చేయడం		
▪ నామినేట్ చేయబడిన సిఆర్‌పిలకు ఐడి కార్డులు అందించడం		
▪ మాస్టర్ శిక్షకులను గుర్తించడం		
▪ హోమ్ కంపోస్టింగ్ అమలు పరచడం కోసం, పర్యావరణ ఇంజనీర్‌తో సంప్రదించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం		
▪ కార్యాచరణ ప్రణాళికను నెలకు ఒకసారి సమీక్షించండి మరియు తదనుగుణంగా నవీకరించండి		

(Cont'd..)

పురపాలక సంఘం అధికారుల విధి - విధానాలు

విధి - విధానాలు	టౌన్ మిషన్ కోఆర్డినేటర్	ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్
▪ గేటెడ్ కమ్యూనిటీలు; అపార్ట్మెంట్ మరియు ఇతర బల్క్ వేస్ట్ జనరేటర్లు మొదలగు యూనిట్లను పర్యావరణ ఇంజనీర్‌తో సంప్రదింపులు జరిపి తుది లిస్టును తయారు చేయడం		
▪ అమలు పరిచే నమూనాలను ఖరారు చేయడం		
▪ యూనిట్ యజమానులు / నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడానికి SLF లను (వార్డ్ వారీగా) గుర్తించండి		
▪ కంపోస్ట్ మార్ట్ అమలు చేయడానికి ఆసక్తి ఉన్న ఎస్ఎల్ఎఫ్‌లు / స్వయం సహాయక సంఘాలను గుర్తించండి		
▪ వార్డ్ వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విదంగా చూడండి		
▪ CRP ల పురోగతిని సమీక్షలు మరియు పర్యవేక్షనలు జరపాలి. మరియు పురోగతిని పర్యావరణ ఇంజనీర్ సహకారంతో మున్సిపల్ కమిషనర్‌కు సమర్పిస్తుండాలి.		

CRPల విధి - విధానాలు

విధి - విధానాలు	CRP	శానిటరీ ఇన్స్పెక్టర్లు
▪ సంబంధిత వార్డులోని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్టుమెంట్లు, హోటళ్ళు మరియు ఇతర బల్క్ వ్యర్థ జనరేటర్లను గుర్తించడం		
▪ నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం వివరాలను టౌన్ మిషన్ కోఆర్డినేటర్‌తో పంచుకోవడం		
▪ కమ్యూనిటీ స్థాయిలో అవగాహన కల్పించడం		
▪ ఆయా వార్డుల్లో అవగాహన కల్పించడానికి SLFs and TLFs కు శిక్షణ ఇవ్వడం		
▪ హోమ్ కంపోస్టింగ్ ప్రక్రియ మరియు దాని పద్ధతులను అర్థం చేసుకోవడానికి కుటుంబాలు / యూనిట్ యజమానులు లేదా నిర్వాహకులకు శిక్షణ అందించడం		
▪ పర్యవేక్షణలో భాగంగా, హోమ్ కంపోస్టింగ్ సాధన చేస్తున్న HH లు / సంఘాలకు ప్రతి వారం సందర్శించాలి		

పర్యవేక్షణ మరియు నివేదిక

CRP లు పర్యవేక్షణ సాధనం (మొబైల్ అప్లికేషన్) ద్వారా క్షేత్ర స్థాయి కార్యకలాపాల రోజువారీ పురోగతిని నవీకరించాలి.

నగర స్థాయి – హోమ్ కంపోస్టింగ్ సెల్

నగర స్థాయిలోని హోమ్ కంపోస్టింగ్ సెల్ పురోగతిని సమీక్షిస్తూ మరియు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తూ, పురోగతిని రాష్ట్ర పర్యవేక్షణ సెల్ కి నవీకరించాలి .

రాష్ట్ర స్థాయి – హోమ్ కంపోస్టింగ్ సెల్

రాష్ట్ర స్థాయి హోమ్ కంపోస్టింగ్ సెల్, నగర స్థాయి కంపోస్టింగ్ సెల్స్ నవీకరించే రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలి

ధన్యవాదాలు

Image source: https://hips.hearstapps.com/hmg-prod.s3.amazonaws.com/images/how-to-compost-1520281711.jpg